ఎట్టకేలకు కాంగ్రెస్‌లో చేరిక

హస్తం పార్టీలో చేరిన 11 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నలుగురు మాజీ కార్పొరేటర్లు

4

బుధవారం 06, మార్చి 2024

అక్షర దర్బార్

voice of the people

www.aksharadarbar.com | తెలుగు దిన పత్రిక | వరంగల్ | సంచిక:33 | సంపుటి: 02 | పేజీలు : 4 | వెల : 05

ఎల్ఆర్ఎస్‌పై బీఆర్ఎస్ నిరసన

3

3 వ పేజీలో..

అన్నదాతల కోసం రైతు నేస్తం..

వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ అభ్యర్థిగా దొమ్మటి!

- ఫస్ట్ లిస్ట్ విడుదలకు సిద్ధమైన హస్తం పార్టీ
- వరంగల్ లోక్ సభ స్థానం నుంచి సాంబయ్యకు దక్కనున్న ఛాన్స్
- ఇప్పటికే పార్టీ పెద్దల నుంచి సంకేతాలు
- దొమ్మటిని కలిసి శుభాకాంక్షలు చెబుతున్న క్యాడర్
- నేడు అభ్యర్థుల జాబితా విడుదల చేయనున్న పార్టీ అధిష్టానం

2

పార్లమెంట్ ఎన్నికలకు మరికొద్ది రోజుల్లో కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల చేయనుండడంతో ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ఖరారు చేసే పనిలో తలమునకలయ్యాయి. ఆయా పార్లమెంటు నియోజకవర్గంలో విజయమే లక్ష్యంగా గెలుపు గుర్రాలను సెలెక్ట్ చేయడంపైనే ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే రాష్ట్రంలో బీజేపీ తొమ్మిది లోక్ సభ స్థానాలకు తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. బీఆర్ఎస్ కూడా ఐదు పార్లమెంటు స్థానాలకు తమ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థుల పేర్లను వెల్లడించింది. ఈ నేపథ్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ తమ పార్టీ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేయడానికి సిద్ధమైంది. ఫస్ట్ లిస్టులో పది లోక్ సభ స్థానాలు ఉంటాయని తెలుస్తుంది. ఇందులో వరంగల్ ఉండనుందని సమాచారం. వరంగల్ ఎస్సీ రిజర్వుడ్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య పేరును ఖరారు చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ మేరకు సాంబయ్యకు పార్టీ పెద్దల నుంచి ఇప్పటికే సంకేతాలు అందినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గురువారం ఉదయం ఢిల్లీకి చేరుకోనున్నారు. తమ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఆ తర్వాత పార్టీ అధిష్టానం అభ్యర్థుల తొలి జాబితాను గురువారం సాయంత్రం విడుదల చేయనుంది. దీంతో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, స్నేహితులు సాంబయ్యను కలిసి శుభాకాంక్షలు చెబుతున్నారు. ఈ సందర్భంగా దొమ్మటి తన గెలుపునకు సహకరించాలని వారిని కోరుతున్నారు. — అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

'రెవెన్యూ' కలెక్షన్

- ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్
- ముడుపులు ముడితేనే వెరిఫికేషన్, రిపోర్ట్
- భూపాలపల్లి జిల్లాలో ఓ ఆర్ ఐ వసూళ్ల దందా

2 లో

అతను ఓ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్. నిబంధనలను పక్కన పెడుతూ పూర్తిగా తన 'రెవెన్యూ' పైనే దృష్టి పెట్టాడు. అందినకాడికి దండుకోవడమే టార్గెట్ గా ముందుకు వెళ్తున్నాడు. ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్ చేసి జనం నుంచి డబ్బు గుంజుతున్నాడు. తనకు ముడుపులు ముట్టందే ప్రజలకు ఏ పని కూడా చేసి పెట్టడం లేదు. భూపాలపల్లి జిల్లా కేంద్రం శివారులో గల ఓ మండలంలో ఆయన రెవెన్యూ ఇన్ స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఒక భారీ పరిశ్రమ కలిగిన ఈ మండలం అభివృద్ధిలో పరుగు పెడుతోంది. ఇక్కడ రెవెన్యూ ఇన్ స్పెక్టర్ గా పనిచేస్తున్న ఆయన తన వసూళ్ల పర్వాన్ని కూడా అదే రీతిలో కొనసాగిస్తున్నాడు. వెరిఫికేషన్ పేరుతో దరఖాస్తుదారుల నుంచి డబ్బు పిండుకుంటున్నాడు. — అక్షర దర్బార్, నిఘా విభాగం

కాంగ్రెస్ అభ్యర్థిగా దొమ్మాటి!

- ఫస్ట్ లిస్ట్ విడుదలకు సిద్ధమైన హస్తం పార్టీ
- వరంగల్ లోక్ సభ స్థానం నుంచి సాంబయ్యకు దక్కనున్న ఛాన్స్
- నేడు అభ్యర్థుల జాబితా విడుదల చేయనున్న పార్టీ అధిష్టానం
- ఇప్పటికే సాంబయ్యకు పార్టీ పెద్దల నుంచి సంకేతాలు
- దొమ్మాటిని కలిసి శుభాకాంక్షలు చెబుతున్న క్యాడర్

అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి:

పార్లమెంట్ ఎన్నికలకు మరికొద్ది రోజుల్లో కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల చేయనుండడంతో ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ఖరారు చేసే పనిలో తలమునకలయ్యాయి. ఆయా పార్లమెంటు నియోజకవర్గంలో విజయమే లక్ష్యంగా గెలుపు గుర్రాలను సెలెక్ట్ చేయడంపైనే ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే రాష్ట్రంలో బీజేపీ తొమ్మిది లోక్ సభ స్థానాలకు తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. బీఆర్ఎస్ కూడా ఐదు పార్లమెంటు స్థానాలకు తమ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థుల పేర్లను వెల్లడించింది. ఈ నేపథ్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ తమ పార్టీ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేయడానికి సిద్ధమైంది.
ఫస్ట్ లిస్టులో పది లోక్ సభ స్థానాలు ఉంటాయని తెలుస్తుంది. ఇందులో వరంగల్ ఉండనుందని సమాచారం. వరంగల్ ఎస్సీ రిజర్వ్డ్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య పేరును ఖరారు చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. దీంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విడుదల చేసే అభ్యర్థుల తొలి జాబితాలో వరంగల్ నుంచి దొమ్మటి సాంబయ్య పేరు ఉండే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు సాంబయ్యకు పార్టీ పెద్దల నుంచి ఇప్పటికే సంకేతాలు అందినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గురువారం ఉదయం ఢిల్లీకి చేరుకోనున్నారు. తమ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఆ తర్వాత పార్టీ అధిష్టానం అభ్యర్థుల తొలి జాబితాను గురువారం సాయంత్రం విడుదల చేయనుంది. దీంతో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, స్నేహితులు సాంబయ్యను కలిసి శుభాకాంక్షలు చెబుతున్నారు. ఈ సందర్భంగా దొమ్మటి తన గెలుపునకు సహకరించాలని వారిని కోరుతున్నారు.

సాంబయ్య బయోడేటా

దొమ్మటి సాంబయ్య పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామంలో 1962 ఆగస్టు 2న జన్మించారు. ఉన్నత విద్య అభ్యసించిన ఆయన ఎంఏ పొలిటికల్ సైన్స్ చేశారు. ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు. కొడుకు ప్రసన్న కుమార్ రామగుండం మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. మరో కొడుకు సాయికృష్ణ కెనడాలో ఓ ప్రైవేట్ కంపెనీలో క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు. కూతురు మౌనిక ఎంబీఏ, ఎల్ ఎల్ బీ పూర్తి చేసి కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్నారు. ప్రస్తుతం హనుమకొండ భవానగర్ లో గల కామాక్షి టవర్ లో కుటుంబంతో కలిసి ఉంటున్నారు.

పోటాపోటీ...

పార్లమెంటు స్థానాల నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న నేతల నుంచి పార్టీ అధిష్టానం ఇటీవల దరఖాస్తులను స్వీకరించింది. ఇందులో భాగంగా వరంగల్ స్థానం నుంచి 42 దరఖాస్తులు వచ్చినట్లు పార్టీ ప్రకటించింది. వీటిని పార్టీ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ పరిశీలించింది. అదిష్టానం నిర్ణయం ప్రకారం వడబోత కార్యక్రమం నిర్వహించింది. చివరకు ఐదుగురు పేర్లనతో ఒక జాబితా రూపొందించిన స్క్రీన్ కమిటీ ఆ తర్వాత ముగ్గురి పేర్లతో తుది జాబితాను తమ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీకి పంపినట్లు తెలిసింది. ఆ ముగ్గురిలో దొమ్మటి సాంబయ్యతోపాటు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ గణపురం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన సింగపురం ఇందిర, వర్ధన్నపేట నుంచి పార్టీ టికెట్ ఆశించిన నమిండ్ల శ్రీనివాస్ పేర్లు ఉన్నట్లు తెలిసింది. ఈ ముగ్గురిలో ఒకరిని అభ్యర్థిగా ఖరారు చేయడానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పెద్దలు అభిప్రాయ సేకరణ జరిపింది. జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి, మంత్రి కొండా సురేఖతో పాటు ఈ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో కూడా అభ్యర్థిని ఎంపిక చేసే విషయమై అభిప్రాయాలను సేకరించినట్లు సమాచారం. మెజారిటీ అభిప్రాయాలు దొమ్మటి సాంబయ్యకు అనుకూలంగా రావడంతో పార్టీ అధిష్టానం వరంగల్ లోక్ సభ స్థానం నుంచి సాంబయ్య పేరును ఖరారు చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

సర్పంచ్ గా రాజకీయ ప్రస్థానం

గ్రామ సర్పంచ్ గా దొమ్మటి సాంబయ్య రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. తెలుగు దేశం పార్టీ నుంచి ఆయన 1987లో మల్లక్కపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1987 నుంచి 1989 వరకు పరకాల మండల పరిషత్ ఉపాధ్యక్షునిగానూ పనిచేశారు. 1987 నుంచి 1989 వరకు తెలుగు యువత పరకాల మండల అధ్యక్షునిగా పనిచేశారు. 1989లో పోలీస్ శాఖలో ఎస్సైగా చేరారు. పదిహేడేళ్ల పాటు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎస్సై, సీఐగా విధులు నిర్వర్తించారు. సమర్థుడైన అధికారిగా ప్రశంసలు పొందారు. ఉద్యోగం వీడి తిరిగి రాజకీయాల్లోకి వచ్చిన సాంబయ్య 2004 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2006 నుంచి 2008 వరకు టీడీపీ వరంగల్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 2009లో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేశారు. 2009 నుంచి 2013 వరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ గణపురం నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేశారు. 2017 అక్టోబర్ 31న టిడిపిని వీడి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న సాంబయ్య కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జిగాను వ్యవహరిస్తున్నారు. ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు.

బాధిత కుటుంబానికి మంత్రి సీతక్క పరామర్శ..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఎన్ఎస్ యూఐ ములుగు జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి నానమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడిశెట్టి స్వామి తల్లి కమలమ్మ మృతి చెందారు. కాగా, ఆమె కుటుంబ సభ్యులను బుధవారం పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క పరామర్శించారు. మంత్రి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవిచందర్, మండల అధ్యక్షుడు చాంద్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను, ఎంపీటీసీ జంగిలి రవి, తిరుపతి రెడ్డి, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, బుస్స సాంబయ్య, నల్ల కోటి, జాకీర్, చేరాలు, రాజు, తిరుపతి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి సీతక్క

ఆర్డీవో మంగీలాల్‌కు సన్మానం

అక్షర దర్బార్, మల్హార్ : భూపాలపల్లి ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన మంగీలాల్ నాయక్ ను బుధవారం సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ సంతోష్ నాయక్, సేవలాల్ సేన జిల్లా సలహాదారులు కోర్ర రఘురాం నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు వాలునాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రూప్ సింగ్ నాయక్, విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ అజ్మీర నవీన్ నాయక్, టౌన్ ప్రెసిడెంట్ రాజేందర్ నాయక్, గణపురం మండల అధ్యక్షుడు భూక్య రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మంగీలాల్ కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సేవాలాల్ సభ్యులు

'రెవెన్యూ' కలెక్షన్

- ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్
- ముడుపులు ముడితేనే వెరిఫికేషన్, రిపోర్ట్
- భూపాలపల్లి జిల్లాలో ఓ ఆర్ ఐ వసూళ్ల దందా

అక్షర దర్బార్, నిఘా విభాగం:

అతను ఓ తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్. నిబంధనలను పక్కన పెడుతూ పూర్తిగా తన 'రెవెన్యూ' పైనే దృష్టి పెట్టాడు. అందినకాడికి దండుకోవడమే టార్గెట్ గా ముందుకు వెళ్తున్నాడు. ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్ చేసి జనం నుంచి డబ్బు గుంజుతున్నాడు. తనకు ముడుపులు ముట్టందే ప్రజలకు ఏ పని కూడా చేసి పెట్టడం లేదు. భూపాలపల్లి జిల్లా కేంద్రం శివారులో గల ఓ మండలంలో ఆయన రెవెన్యూ ఇన్ స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఒక భారీ పరిశ్రమ కలిగిన ఈ మండలం అభివృద్ధిలో పరుగు పెడుతుంది. ఇక్కడ రెవెన్యూ ఇన్ స్పెక్టర్ గా పనిచేస్తున్న ఆయన తన వసూళ్ల పర్వాన్ని కూడా అదే రీతిలో కొనసాగిస్తున్నాడు. వెరిఫికేషన్ పేరుతో దరఖాస్తుదారుల నుంచి డబ్బు పిండుకుంటున్నాడు. ఈ మండలంలోని ప్రజలు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం చేసుకుంటున్న దరఖాస్తులను పరిశీలించి నివేదిక ఇవ్వడానికి దరఖాస్తుదారుల నుంచి సదరు ఆర్ ఐ డబ్బు గుంజుతున్నాడు. ముడుపులు అందితేనే దరఖాస్తులను పరిశీలించి తనపై అధికారికి రిపోర్ట్ పంపుతున్నాడు. ఫ్యామిలీ మెంబర్ ధ్రువీకరణ పత్రాల జారీలో కూడా ఆయన తన వసూళ్ల దందా సాగిస్తున్నాడు. ధ్రువీకరణ పత్రాల కోసం ఆఫీసు, ఆయన చుట్టూ తిరిగి వేసారి పోతున్న దరఖాస్తుదారులు చివరికి ఆయన అడిగిన డబ్బు ముట్ట జెప్పి పనులు చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. అయితే కొద్ది రోజుల క్రితం బాధితులు కొందరు ఈ ఆర్ ఐ వ్యవహారాన్ని ప్రభుత్వ నిఘా సంస్థల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పోలీస్ శాఖలోని నిఘా సంస్థల అధికారులు తాజాగా సదర్ ఆర్ ఐ తీరుపై ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

‘గ్యారెంటీ’గా అమలు చేస్తాం..

వినియోగదారులకు జీరో బిల్లును అందజేస్తున్న మంత్రి సీతక్క

పంచాయతీ రాజ్ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

అక్షర దర్బార్, ములుగు : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం ఆమె ములుగు జిల్లా కేంద్రంలోని సఫాయి కాలనీలో గృహజ్యోతి కింద జీరో బిల్లును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అవలంభించిన ఆర్థిక విధానంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని, దానిని సరిచేస్తూ ఒక్కో పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో విద్యుత్ ఎస్ఈ మల్చూర్, డీఈ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బీజేపీ నియోజకవర్గ నాయకుడు గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట : పీఎం మోడీ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్క కార్యకర్త పాటుపడాలని నర్సంపేట నియోజకవర్గ బీజేపీ నాయకుడు గోవుల రాణా ప్రతాపరెడ్డి తెలిపారు. బుధవారం నర్సంపేట పట్టణంలో బీజేపీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు నారీ శక్తివందన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ సత్యపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కంబంపాటి పుల్లారావు, ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహా రాములు, పార్లమెంట్ కో –కన్వీనర్ కట్ల రాంచంద్రా రెడ్డి పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న రాణా ప్రతాప్ రెడ్డి

మామునూరు ఏసీపీగా తిరుపతి

అక్షర దర్బార్, వరంగల్ : మామూనూర్ డివిజన్ నూతన ఏసీపీగా బి.తిరుపతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సీపీ అంబర్ కిషోర్ ఝూను మార్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

సీపీని కలిసిన ఏసీపీ

దుగ్గొండిలో ఘనంగా మహిళా దినోత్సవం

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండల కేంద్రంలో ప్రశాంతి మండల సమైక్య ఆధ్వర్యంలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మహిళా సంఘాల సభ్యులు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో సమైక్య ఏపీఎం గుజ్జుల రాజ్ కుమార్, ప్రశాంతి మండల సమైక్య అధ్యక్షురాలు లలిత, కార్యదర్శి రజిత, కోశాధికారి సావిత్రి, సీబీవో ఆడిటర్ వెంకట్, సీసీలు బాబు, పద్మ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న మహిళా సంఘాల సభ్యులు

అన్నదాతల కోసం రైతు నేస్తం..

వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న సీఎం

అక్షర దర్బార్, మహబూబాబాద్/భూపాలపల్లి : రైతులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందించడం కోసం రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లాలో ఎటిగడ్డ తండా రైతు వేదికలో ఎమ్మెల్యే మురళీ నాయక్, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, నర్సింహులపేటలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్, రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక నుంచి కలెక్టర్ భవేష్ మిశ్రా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన సందేశాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని రైతులకు సీజనల్ వారీగా పంటలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చన్నారు. కాగా, మహబూబాబాద్ జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో వెన్నం శ్రీకాంత్ రెడ్డి, డీఏవో అభిమన్యుడు, ఏడీఏ లక్ష్మీ నారాయణ, డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ రాజేష్ రెడ్డి, తహసీల్దార్ భువన్ రెడ్డి, ఎంఏవో తిరుపతి, కేవీకే మల్యాల శాస్త్రవేత్త కిషోర్, భూపాలపల్లి నుంచి వ్యవసాయ శాఖ అధికారి విజయ భాస్కర్, మండల ప్రత్యేక అధికారి శామ్యూల్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీపీ పున్నం లక్షి , రైతులు ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ఎల్ఆర్ఎస్‌పై బీఆర్ఎస్ నిరసన

అక్షర దర్బార్, హనుమకొండ: ఎల్ఆర్ఎస్ పేరుతో పేద ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం రూ.కోట్ల భారం మోపటాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం నిర్వహించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రతి శాసనసభ నియోజకవర్గ కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది. బీఆర్ఎస్ మాజీ మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పాలకుర్తిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వర్ధన్నపేటలో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, హనుమకొండలో ఏకశిలా పార్కు వద్ద ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, భూపాలపల్లిలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో పాటు ఇతర నియోజకవర్గ కేంద్రాల్లో జరిగిన నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ ముఖ్య నేతలు హాజరయ్యారు.

పరకాల పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా మార్త బిక్షపతి

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా మార్త భిక్షపతిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ నియమించారు. ఈ సందర్భంగా మార్త భిక్షపతి మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, డాక్టర్ పగడాల కాళీ ప్రసాద రావు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురుప్రసాద్, గుజ్జ సత్యనారాయణ రావు, దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, కొండి జితేందర్ రెడ్డి, ఎర్రం రామన్న, కొలను పాక బద్రయ్య, బేజ్జంకి పూర్ణచారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అన్ని పత్రాలు ఉండాలి

జిల్లా రవాణా శాఖ అధికారి ఎండీ సంధాని

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : వాహనదారులు రవాణా వాహన త్రైమాసిక పన్ను, ఇతర వాహన పత్రాలు కలిగివుండాలని జిల్లా రవాణాశాఖ అధికారి మహమ్మద్ సంధాని తెలిపారు. వాహన పన్ను, ఇతర పత్రాలు లేకుండా తనిఖీల్లో పట్టుబడితే 200 శాతం జరిమానా విధించనున్నట్లు ఆయన హెచ్చరించారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు కలిగి ఉండాలని ఆయన కోరారు.

సింగరేణి అభివృద్ధిలో
అధికారులది కీలక పాత్ర

సీఎండీ ఎన్. బలరాం

సింగరేణి సీఎండీ బలరాంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధికారులు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికులతో పాటు అధికారులది అత్యంత కీలకమైన పాత్రని, సంస్థ స్థితిగతులను కార్మికులకు వివరిస్తూ సంస్థ పురోభివృద్ధికి మరింత అంకితభావంతో పని చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరాం అధికారులను కోరారు. హైదరాబాద్ సింగరేణి భవన్లో బుధవారం సింగరేణి వ్యాప్త అధికారుల సంఘం (కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) నాయకులతో ఆయన మాట్లాడారు. నేటి పోటీ మార్కెట్లో సింగరేణి సంస్థ నిలదొక్కుకోవాలంటే ఉత్పాదకత మరింత పెరగాలని, దీనికోసం ప్రతి అధికారి, కార్మికుడు పూర్తి పని గంటలు పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కంపెనీ ఉత్పత్తి వ్యయం, బొగ్గు అమ్మకం, ప్రస్తుతం కంపెనీ ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులు వంటివి కూలకషంగా వివరించారు. సంస్థను అభివృద్ధి పథంలో నడపాలంటే ఇంకా చేపట్టాల్సిన నిర్మాణాత్మక చర్యలను సూచించాలని ఆయన అధికారులు కోరారు. అధికారుల సంఘం నూతన అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రెటరీ పెద్దినరసింహులు సారథ్యంలో 12 ఏరియాల్లో అధికారుల సంఘం కమిటీల నాయకులు చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ముఖ్యమైన మూడు డైరెక్టర్ పోస్టుల్లో పని చేసిన అపార అనుభవంతోపాటు కార్మికులతో కలిసిపోయి వారి కష్టసుఖాలు ఎదిగిన వ్యక్తిగా ఉన్న ఎన్.బలరాంను సంస్థ సీఎండీగా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం హర్షణీయమని అన్నారు. సంస్థ కోసం 24 గంటలు పని చేసే అధికారులకు కూడా తగిన ప్రోత్సాహం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులకు ఉచిత లాప్ టాపులు అందజేయాలని, ఉన్నత చదువులు చదివే అధికారుల పిల్లలకు ఫీజు రియంబర్స్ మెంటు చేయాలని విజ్ఞప్తి చేయగా చైర్మన్ ఈ అంశాలపై పరిశీలించి తగునిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్, సింగరేణి స్థాయి అధికారుల సంఘం ఉపాధ్యక్షులు పొనుగోటి శ్రీనివాస్, పి.రాజీవ్ కుమార్, సహాయ కార్యదర్శులు ఆర్.కిరణ్ రాజ్ కుమార్, సీహెచ్ రాజగోపాల్, కోశాధికారి ఇ .నరేష్, సహాయ కార్యదర్శి బి.రాజగోపాల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు

ఎట్టకేలకు
కాంగ్రెస్‌లో చేరిక

హస్తం పార్టీలో చేరిన 11 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నలుగురు మాజీ కార్పొరేటర్లు

అక్షర దర్బార్, వరంగల్: కొండా దంపతుల వ్యూహం ఫలించింది. బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమక్షంలో గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ పరిధిలో గల తూర్పు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కు చెందిన 11 మంది కార్పొరేటర్లు, నలుగురు మాజీ కార్పొరేటర్లు, 12 డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు, ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో 21 డివిజన్ కార్పోరేటర్ ఎం.డి. పుర్కాన్, 38వ డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత, 18వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు, 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్, 24వ డివిజన్ కార్పొరేటర్ ఆకుతోట తేజస్విని శిరీష్, 27 వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్, 33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్, 13 వ డివిజన్ కార్పోరేటర్ సురేష్ జోషి ; మాజీ కార్పోరేటర్లు బైరబోయిన దామోదర్, జారతి రమేష్, నాగపూరి కల్పన సంజయ్, మేడిది రజిత మధు, 12 డివిజన్ల అధ్యక్షులు, గౌడ సొసైటీ చైర్మన్ మంద శ్యామ్ తదితరులు ఉన్నారు.

రూ.12 కోట్లతో ఆలయ అభివృద్ధి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి రూ.12 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెల్లడించారు. బుధవారం రేగొండ మండలం కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడుతూ కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ సమగ్ర అభివృద్ధికి రూ.12 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించమని అన్నారు అదేవిధంగా భాగిర్తిపేట నుంచి కొడవటంచ వరకు డబుల్ బీటి రోడ్డు నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేయుటకు రూ.25 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. నియోజకవర్గానికి ఎకరానికి సాగునీరు తాగునీటి విషయమై అసెంబ్లీలో తాను మాట్లాడితే నాడు అధికారంలో ఉండి ,నేడు ప్రతిపక్షంలో ఉన్న వారు ఒక్కరు కూడా నోరు మెదుపలేదని విమర్శించారు. అనంతరం జాతర ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీవో మంగీలాల్ ఆలయ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, ఆలయ ఈవో బెల్లి శ్రీనివాస్, ఎంపీపీ పున్నం లక్ష్మీ, రవి సీనియర్ నాయకులు ఎన్ఎస్ఆర్ ,సంపత్ రావు, భిక్షపతి, సుధాకర్ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

డీఎస్పీ ప్రణీత్ రావు సస్పెన్షన్‌తో వెలుగులోకి
సంచలన విషయాలు

అక్షర దర్బార్, వరంగల్: డీఎస్పీగా పనిచేస్తున్న ప్రణీత్ రావును సస్పెండ్ చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన ప్రణీత్ రావు సస్పెన్షన్ వెనుక సంచలన అంశాలు దాగి ఉన్నాయి. పోలీస్ శాఖకు ఇంటెలిజెన్స్ వ్యవస్థ అత్యంత కీలకం. అలాంటి ఇంటలిజెన్స్ వ్యవస్థ ఎస్ఐబీలో డీఎస్పీగా పని చేశాడు ప్రణీత్ రావ్. ఎస్ఐబీలో ఒక సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసి పలువురు సిబ్బందిని తన టీమ్ గా నియమించుకొని ప్రతిపక్ష నాయకుల ఫోన్లు ట్యాప్ చేశాడు. డేటా ఆనాలసిస్ పేరుతో ఎస్ఐబీ కార్యాలయంలోని ఒక రూం మొత్తాన్ని తన అధీనంలోకి తీసుకొని ఫోన్ ట్యాపింగ్ చేస్తూ వచ్చాడు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు కీలక నేతలు బండి సంజయ్, కిషన్ రెడ్డి వంటి నేతల ఫోన్లను టాప్ చేసినట్టు స్పష్టమైన ఆధారాలు బయటపడ్డాయి. ఎస్ఐబీ కార్యాలయంలో ఉన్న లాగర్ రూంలో ఉన్న డేటా మొత్తాన్ని ప్రభుత్వం మారగానే ప్రణీత్ రావు చెరిపేశాడు. ఈ లాగర్ రూంలో ఏ ఏ లీడర్ కు సంబంధించిన ఫోన్లు ఎన్నిసార్లు ట్యాప్ చేశారో, ఏ సమయాల్లో ట్యప్ చేశారో వంటి వివరాలు అందులో దాగి ఉండేవి. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఎస్ఐబి కార్యాలయంలో ఉన్న ఈ రికార్డులను అన్నింటిని ధ్వంసం చేశాడు ప్రణీత్ రావు. కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాలు స్విచ్ ఆఫ్ చేసి మరీ రికార్డులను తొలగించాడు. సాధారణంగా ఈ రికార్డులు మొత్తం కూడా హార్డ్ డిస్క్ లో స్టోర్ చేసి ఉన్నాయి. తాను చేసే పని సీసీ కెమెరాల్లో రికార్డు కాకుండా ఉండేందుకు ఒక ఎలక్ట్రిషన్ సహాయం తీసుకున్నాడు. సీసీ కెమెరాలు ఆఫ్ చేసి, హార్డ్ డిస్క్ లో ఉన్న డేటా మొత్తాన్ని ధ్వంసం చేశాడు. ఈ విధంగా మొత్తం 42 హార్డ్ డిస్క్ లను ప్రణీత్ రావు ధ్వంసం చేసినట్టు ఆధారాలు బయటపడ్డాయి. ఈ వ్యవహారంపైనే అతడిని తక్షణమే సస్పెండ్ చేస్తూ డీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ప్రణీత్ రావు పోస్టింగ్ పైనా అనేక వివాదాలు చుట్టుముట్టాయి. 2007 బ్యాచ్ ఎస్సైగా ఉన్న ప్రణీత్ కు అనతి కాలంలోనే డీఎస్పీగా ప్రమోషన్ వచ్చిన విధానంపైన కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఎస్సైగా ఉద్యోగం వచ్చిన అనతి కాలంలోనే డీఎస్పీగా ఆక్సిలరీ ప్రమోషన్ పొందడం ఆశామాషి వ్యవహారం కాదంటున్నారు అధికారులు. 2007లో ఎస్సైగా ఉద్యోగం వచ్చిన తర్వాత ఎక్కువ కాలం నల్గొండ జిల్లాలో పనిచేసినట్టు రికార్డులు ఉన్నాయి. రూల్ ప్రకారం సీఐగా ఉద్యోగం వచ్చినప్పటికి ఏడాది తిరిగేలోపే డీఎస్పీగా ఆక్సిలరీ ప్రమోషన్ పొందాడు. గత ప్రభుత్వ హయాంలో ప్రభాకర్ రావు ఇంటెలిజెన్స్ చీఫ్ గా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే ప్రణీత్ రావు ఎస్ఐబీలో చేరాడు. మావోయిస్టులకు సంబంధించిన ఆపరేషన్సులో పాల్గొనడంలో కీలక పాత్ర పోషించాడని ఆయనకు రివార్డులు కూడా ఇచ్చారు. దీంతో ఆక్సిలరీ ప్రమోషన్ ను ప్రణీత్ రావుకు కట్టబెట్టింది గత ప్రభుత్వం. ఫోన్ ట్యాపింగుతో పాటు ఆయన పోస్టింగ్ పైన వివాదం రాజుకున్న నేపథ్యంలో ప్రణీత్ రావుపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ అతన్ని వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు డీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సిరిసిల్ల డీసీఆర్బీలో పని చేస్తున్న ప్రణీత్ రావుపై ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా హెడ్ క్వార్టర్ దాటి వెళ్లరాదని జారీ చేశారు.

సదరం శిబిరానికి
114 మంది హాజరు..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సదరం శిబిరానికి 114 మంది హాజరైనట్లు డీఆర్డీవో నరేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హాజరైన వారిలో ఆర్థో 56 మంది, వినికిడి లోపం ఉన్నవారు18 మంది, మానసిక దివ్యాంగులు 21 మంది, విజబుల్ ఇన్పాక్ట్ 19 మంది ఉన్నట్లు చెప్పారు. ఈ నెల 13న మహదేవ్పూర్ పీహెచ్ సీలో నిర్వహించే సదరం శిబిరానికి, 12 నుంచి 20వనరే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, భూపాలపల్లిలో నిర్వహించనున్న సదరం శిబిరానికి 29న ఉదయం 11 గంటల నుంచి ఆన్లైన్ ద్వారా స్లాట్ బుకింగ్ సౌకర్యం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.